## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్న
# ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి,టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం మిర్యాలగూడ మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలైన అవంతిపురం, ఆలగడప, రాయినిపాలెం, కాల్వపల్లి, ఉట్లపల్లి, తకెళ్ళపాడు, తడకమళ్ళ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో సమస్యలను నాయకుల సమస్యలను, కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.పార్టీకి, నాయకులకు బలమైన పునాదులు కార్యకర్తలు, కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క నాయకుడిదన్నారు. అందుకే వారి వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామనీ వారికి అండగా ఉంటామని అన్నారు. సేకరించిన సమస్యలను జిల్లా ఇంచార్జీ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్‌కు అందరి సహాయ సహకారాలతో ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమస్యలను పరిష్కరించేలా చేస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ పేద వాడికి అందించే విధంగా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఏవిధంగా కష్టపడి పనిచేసారో అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా పని చేసి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు.సమావేశంలో మాజీ జడ్పీటీసీ లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## కార్పొరేట్‌కు దీటుగా కోదాడ రేస్ కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు

నవభూమి
నల్లగొండ
అనుబంధం
13 ఫిబ్రవరి,2025 గురువారం పేజిలు:4
www.epaper.navabhoomi.in


# బర్డ్ ఫ్లూ వైరస్
## వ్యాప్తికి ముఖ్యంగా వాహనాలు కారణం

- కోళ్ల వాహనాలను తిరిగి ఆంధ్రాకు పంపిస్తున్న అధికారులు
- జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డా శ్రీనివాసరావు




**కోదాడ ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి)** బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తికి ముఖ్యంగా వాహనాలు కారణం అని జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డా శ్రీనివాస రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ దగ్గర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కోళ్ళలో వచ్చే బర్డ్ ఫ్లూ వ్యాధి సంక్రమించిన నేపథ్యంలో మన సరిహద్దులో ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చే కోళ్ల రవాణా వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు. ఆంధ్ర నుండి వచ్చే కోళ్ళ రవాణా వాహనాలను మళ్లీ ఆంధ్ర ప్రదేశ్ కి పంపి వేస్తున్నామన్నారు. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తికి ముఖ్యంగా వాహనాలు కారణం అవుతాయి, కావున వాహనాలను సానిటైజ్ చేయాలని, చనిపోయిన కోళ్లను గుంత తీసి , సున్నం పోసి, పుడ్చాలని, బయట కాల్వలో, ఆరుబయట ప్రాంతాల్లో పడేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పెంటయ్య , మండల పశు వైద్య అధికారి డా మధు, పశువైద్య సిబ్బందిచిరంజీవి , శ్రీను పాల్గొన్నారు.



# ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్ఆర్ఎస్ కాలేజ్



**కోదాడ ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల ఐఐటి జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించింది అని కళాశాల చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణు గోపాల్ లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఐఐటి మెయిన్స్ ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమికి చెందిన విద్యార్థి కొలిశెట్టి వంశీ 95.37 పర్సంటేయల్ తో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. వంశీతోపాటు కళాశాల చెందిన పలువురు విద్యార్థులు 90 పర్సంటైల్ తో మంచి ఫలితాలు సాధించారు. సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించాలనే తమ ఆశయ సాధనకు ఈ ఫలితాలు ప్రోత్సాహం అందించాయని తెలిపారు. మంచి విద్యాబోధన, అంకితభావం కల అధ్యాపకులతో తాము సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎం సీనియర్ నాయకుడు అంజనపెల్లి జానయ్య గుండెపోటుతో మృతి

**పెన్‌పహాడ్ ఫిబ్రవరి 12.( నవభూమి)** మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన సిపిఎం మాజీ ఎంపీటీసీ. పి ఏ సి ఎస్ డైరెక్టర్ అంజన పెల్లి పిచ్చమ్మ భర్త అంజనపల్లి జానయ్య (85) మంగళవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. ఈయనకు భార్య. ఏడుగురు కుమార్తెలు ఉన్నారు. బుధవారం జరిగిన ఈయన అంత్యక్రియలు నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు. మృతదేహం పై అరుణ పతాకాన్ని పెట్టి పుష్పగుచ్ఛాలు ఉంచి సంతాపం తెలిపారు . సంతాపం తెలిపిన వారిలో వివిధ పార్టీల నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు. కొక్కిరేణి పి ఏ సి ఎస్ చైర్మన్ చందా చంద్రయ్య. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ. మాజీ జెడ్పిటిసి పిన్నాని కోటేశ్వరరావు. మండల సిపిఎం కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు. ఎస్ఐ గోపికృష్ణ సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు.రణపంగి కృష్ణ. గుర్రం గోపాల్ రెడ్డి. మడ్డి అంజిబాబు గౌడ్.బొమ్మిరెడ్డి గోపిరెడ్డి.కొండమీది రాములు.అనంతుల గురవయ్య.నందిగామ సైదులు. కస్తాల వెంకటేశ్వర్లు. కట్టెల విజయకుమార్. మిరియాల వెంకటేశ్వర్లు. రణపంగి రమణయ్య ఉన్నారు.





## కార్పొరేట్‌కు దీటుగా కోదాడ రేస్

# కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు

- జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన రేస్ ఐఐటి అకాడమీ
- రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి





**కోదాడ ఫిబ్రవరి12(నవభూమి ప్రతినిధి)** కార్పొరేట్ కు దీటుగా కోదాడ రేస్ జూనియర్ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించింది అని రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు ఎస్ దీక్షిత 98.79, పి సూర్య ప్రకాష్ 98.43, ఎస్డి హుజాఫా 98.34, పి రోహిత్ రెడ్డి 98.02, సిహెచ్ కేఎస్ స్వరూప్ రెడ్డి 96.14, కే మణికంఠ 96.12, పి వంశీ 96.11 పర్సంటైల్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు,అధ్యాపకులతో కలిసి అభినందించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వర్గీయ బాణాల వెంకట్ రెడ్డి ఆశయాల సాధన మేరకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండాలని గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కోదాడ లోనీ రేస్ కళాశాల స్థాపించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. పక్కా ప్రణాళిక అంకితభావంతో తమ కళాశాల అధ్యాపకులు పనిచేయడం వల్ల ఈ విజయం సాధ్యమైందన్నారు. గతంలో కూడా అనేక ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ రేస్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే అత్యున్నత విలువలతో తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతే షీ-టీం ప్రధానలక్ష్యం





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** బాలికల, స్త్రీల భద్రతే ప్రధాన లక్ష్య%శీ%గా, ఏర్పాటు చేయబడిన ప్రత్యేక విభాగమే షీ-టీం అని ఏఎస్ఐ షరీఫ్ పేర్కొన్నారు. కెవిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీ %-% టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవ్ టీజింగ్ మరియు సోషల్ మీడియా పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ-టీం ప్రతిరోజూ తమ అధికార పరిధిలో తనిఖీ చేస్తుందని, బాధితులు నేరుగా వచ్చి కానీ, సామజిక వేదికల ద్వారా కానీ, వాట్సాప్ లేదా హాక్-ఐ యాప్ ద్వారా కానీ తమ ఫిర్యాదులను షీ-టీం అధికారులకు తెలపవచ్చని అన్నారు.దేశానికే మార్గదర్శకమైన కార్యక్రమం ద్వారా స్నేహపూర్వక పోలీసింగును అందించి, మహిళలకు సురక్షిత, భద్రమైన వాతావరణాన్ని అందించాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షీ-టీమ్స్ ను 2014 అక్టోబర్ 24న హైదరాబాద్ నగరంలో ప్రారంభించిందని. 2015 నుండి ఈ బృందాలను తెలంగాణలోని అన్ని జిల్లాలకు విస్తరింపజేశారని అన్నారు. మహిళలు, విద్యార్థినులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ మహిళలు తమపై జరుగుతున్న దాడులను షీ-టీం కు తెలిపడానికి వెనుకాడవద్దని, ధైర్యంగా ముందడుగు వేసి, తమను తాము రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో షీ-టీం సభ్యులు మధు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 1104 యూనియన్ ఆవిర్భావ వేడుకలు


**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల యూనియన్ (1104) 75వ ఆవిర్భావ వేడుకలను బుధవారం పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎండి.షఫిఖాన్ యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ యూనియన్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటం చేసిందన్నారు. విద్యుత్ కార్మికులు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి డి.నరేందర్‌రెడ్డి, సీతారాములు, మోతిలాల్, గౌస్, సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,



రామ్మూర్తి, కృష్ణ, రాంరెడ్డి, పర్వతాలు, కార్మికులు పాల్గొన్నారు.

# గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దుతా

### పెన్‌పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ



**పెన్‌పహాడ్ ఫిబ్రవరి 12 (నవభూమి)**మండల పరిధిలోని నూర్జంపేట గుట్టల్లో అక్రమంగా సారా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ తమ సిబ్బందితో కలిసి బుధవారం గుట్టల ప్రాంతంలో తనికి నిర్వహించగా తెల్ల బెల్లం పానకం దొరకడంతో స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినారు. ఈ సందర్భంగా ఎస్సై కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ అక్రమంగా సారా తయారు చేసిన సారా అమ్మిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. మండల పరిధిలోని వివిధ తండాలలో గుట్టలలో తనిఖీలు నిర్వహిస్తున్నామని సారా తయారు చేస్తూ దొరికిన వారిపై కేసు నమోదు చేస్తామని మండలంలో సారా అమ్మిన తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా ప్రవీణ్ నరేష్ రెడ్డి పోలీసు వారు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

### ఏర్నేని వెంకటరత్నం (బాబు)

**కోదాడ ఫిబ్రవరి 12 (నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని శ్రీరంగాపురం జంక్షన్ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీని బుధవారం ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా కుర్రి గోపయ్య యాదవ్ ను శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు.. కందుల కోటేశ్వరరావు.. చిత్తలూరి శివయ్య.. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.. ఈనెల ఫిబ్రవరి 22. 23 తేదీన జరగబోయే వార్షికోత్సవం సందర్భంగా ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నదాన కార్యక్రమం చేస్తానని వాగ్దానం చేశారు. అనంతరం కుర్రి గోపయ్య యాదవ్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి శ్రీ అభయాంజనేయ దేవాలయం చైర్మన్ నియమించడానికి కృతజ్ఞతలు తెలిపారు.. గుడి బలోపేతానికి నా శ్రేయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రావెళ్ళ కృష్ణ, గ్రామస్తులు గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాల అమలు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 12** సంవత్సరం పాలనలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని అంతమ్మ గూడెం ,దోతి గూడెం,భీమనపల్లి, కనుముకుల గ్రామాలలో పార్టీ కార్యకర్తలు సమావేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలోని సమస్యలు అభివృద్ధి పనులపై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలపై ఆయన ప్రజలను ఆరా తీసి వాటి పరిష్కార కోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా అంతమ్మ గూడెంలో కెమికల్ కంపెనీ వారి కాలుష్యం నేల కాలుష్యంతో సాగునీరు తాగునీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు సమస్యలు వివరించగా దీనికోసం మెహర్ నగర్ గ్రామాలలో నుండి పిల్లాయిపల్లికాలువ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించే ఏర్పాట్లు కోసం సంబంధిత డి ఈ కి ఫోన్ ద్వారా సమస్యను వివరించి పరిష్కరించే దిశగా ముందుకెళ్లాలని కోరారు. కాక దోతి గూడెం ,అంతమ గూడెం గ్రామాలలో మిషన్ భగీరథ నేటి సమస్యను తొలగించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు..అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను సమస్యల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని ఆయన అన్నారు. రైతులను ఎన్నడు మోసం చేస్తూ 10 ఏళ్లు పబ్బం గడుపుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ది అని ఆయన విమర్శించారు. ఏ నాడు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని కానీ నేడు 22 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన తెలిపారు. అందరిని ద్రాక్షల సామాన్య ప్రజలు ఎదురుచూసిన రేషన్ కార్డుల కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చడంతో పాటు ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తూ అది నిరంతర ప్రత్యేక ప్రక్రియగామార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతోపాటు రైతుకూకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అమలు చేస్తూ అన్ని హామీలను అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు.ఈ ప్రాంతం పూర్తిగా మూసి ఆధారితంగా ఉన్న కూడా ఇక్కడ ఉన్న కాలువలను పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు సంవత్సరం గడవకముందుకే పిలాయి పల్లి,ధర్మారెడ్డి, బునాది గాని కాలువల పూర్తిస్థాయి అభివృద్ధి పనుల కోసం 500 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాకుండా త్వరలోనే పనుల ప్రారంభం దశగా అడుగులు వేస్తుంది అని ఆయన అన్నారు. నియోజకవర్గ పూర్తిస్థాయి అభివృద్ధి కోసం త్వరలోనే మౌలిక వసతులు పనుల తోపాటు ఇంటర్నల్ రోడ్లు సిసి రోడ్లు ప్రారంభించనున్నామని ఆయన అన్న తెలిపారు.కాగా నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీని పూర్తిగా ప్రజలు మరిచిపోతారని భయంతో ప్రభుత్వంపై లేనిపోని అబద్ధాలను సృష్టిస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సభవని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడమే కాకుండా నియోజకవర్గం చేస్తామని ఆయన అన్నారు. కాగా నియోజకవర్గంలోని నెలకొన్న బస్సు సమస్యల కోసం త్వరలోనే 32 రూట్లో బస్సులను ఏర్పాటు చేయడానికి గ్రామాలలో బస్సుల కొరత తీరని ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు భారతలవ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొట్టం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అని రెడ్డి జగన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ , బోదాసు చిన్న ఈద్యా, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ ,ఏర్పుల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు చుక్క వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు రావుల లింగస్వామి, శేఖర్, మర్రి రాంరెడ్డి,చుక్క రవీందర్, నాయకులు బండ మురళి, బాల మల్లేష్ యాదవ్, పాక జంగయ్య, గునిగంటి రమేష్ గౌడ్ కంటే లింగస్వామి, ముద్దం సత్యం యాదవ్, పాక రమేష్ యాదవ్, చుక్క శంకర్, కృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములలో గడ్డివాము, పెంట, చెత్త

## శుభ్రం చేసి స్వాధీనం: తహసీల్దార్ హరిబాబు





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 5 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని శుభ్రం చేసి స్వాధీనం చేసుకున్నట్టు మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కొత్తగూడెం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం, ఆరోగ్య ఉప కేంద్రం, అంగ్వాడీ కేంద్రం భవనాల వద్ద కొంత ఆక్రమణకు గురై ఉండగా మరి పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి చెత్తా చెదారంలో ఉంది. ఆక్రమించి గడ్డివాములు, పెంట వేసిన వారు తొలగించాలని కోరామన్నారు. భూమి శుభ్రం చేసి ప్రభుత్వ కార్యాలయాలు గాని విద్యా సంస్థలు నిర్మించేందుకు ప్రతిపాదిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టి.రామకృష్ణ, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# మిర్యాలగూడలోని పౌల్ట్రీ ఫారంలలో కోళ్లకు హెచ్పిఎఐ లక్షణాలు లేవు

## భయాందోళనలు వద్దు :వైద్యాధికారి డాక్టర్ రమాదేవి



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ, హెచ్పిఎఐ (హైలీ పాతోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూ ఎంజా) సంబంధించిన లక్షణాలు మిర్యాలగూడ మండలం, పట్టణంలో పౌల్ట్రీ ఫార్మ్ లో ఎక్కడ లేవనీ అలగడప పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం, సుబ్బారెడ్డిగూడెం, రాయినిపాలెం గ్రామాల్లో కోళ్ల ఫారాలను సందర్శించి కోళ్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయా కోళ్ల ఫారాలలోని కోళ్లకు ఎలాంటి లక్షణాలు లేవన్నారు. లక్షణాలు లేకుండా అకస్మాత్తుగా కోళ్ళ ఎక్కువ సంఖ్యలో చనిపోయినట్లయితే గమనించి రైతులు దగ్గరలో ఉన్న పశువైద్యశాలలో సమాచారం ఇవ్వాలన్నారు. చనిపోయిన కోళ్లను రోడ్లపై, మైదానంలో పారివేయకుండా పూడ్చి పెట్టాలని ఆమె కోరారు. ప్రజలు భయాందోళనలకు గురికావద్దని తెలిపారు.



# తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీఓ శర్మ



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం క్యాలెండర్లను ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్ రావు, నల్లగొండ జిల్లా ఫోరం సంయుక్త కార్యదర్శి సోమిడి గాయత్రి, కలిసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ పెసర యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి, శ్రీకాంత్, విజయ్, మహేష్, శ్రీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరిపొలాల్ని పరిశీలించి సస్యరక్షణ చర్యలు సూచించిన ఎంఎఓ సైదానాయక్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామంలోని పలు వరి వ్యవసాయ క్షేత్రాలను మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల అగ్గి తెగులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని, మెడ విరుపు తెగులు కూడా వచ్చే అవకాశాలు ఉంటుందన్నారు. యూరియా మోతాదును తగ్గించి నివారణ చర్యల కింద ట్రై సైక్లోజోలు 6గ్రాములు అజోక్సీస్ట్రోబిన్, మ్యాంగోజెబ్ మందులను 2.5గ్రాములు పిచికారి చేసుకోవాలని కోరారు. కాండంతొలిచే పురుగు అధికంగా ఉండడం గమనించారు. పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 1.5 గ్రాములు ఇన్సిపియో (ఐసోసైక్లోసరం )6 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ లక్షణాలు అధిక యూరియా వాడడం వలన కూడా వస్తుందని రైతులను సూచించారు. పొలాలు ఈత సమయంలో అధిక యూరియాను వాడకూడదని చెప్పారు. కార్యక్రమంలో రైతులు రంగారెడ్డి, చంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.





# క్రీడల్లో పట్టు సాధించాలి.. జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగాలి

## డీఎస్పీ రాజశేఖరరాజు








**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 12:-** యువత తమ ఉత్తమ భవిష్యత్తుకు మారుతున్న కాలానుగుణంగా విద్యా, వృత్తిని కొనసాగిస్తూ మరోవైపు క్రీడల్లో పట్టు సాధించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగాలనీ మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖరరాజు అన్నారు. మిషన్ పరివర్తన్ లో భాగంగా బుధవారం మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడలను బుధవారం పట్టణంలోని క్లియోస్ స్పోర్ట్స్ అరేనా స్టేడియంలో ఆయన ప్రారంభించి మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలుగా మారి సమాజంలో నైతిక విలువలను కోల్పోయి, ఆన్ లైన్ బెట్టింగ్ లతో ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కుంగిపోయి బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. డివిజన్ నుంచి 11 జట్లు రాగా జిల్లా నుంచి రాష్ట్రస్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, సీఐలు నాగార్జున వీరబాబు, జనార్దన్ గౌడ్, ఎస్ఐలు పి.లోకేష్ సైదిరెడ్డి వెంకటేశ్వర్లు, గోపాలరావు, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్, పీడీలు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, శ్రీనివాస్ రాంబాబు పాల్గొన్నారు.

# దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు

**చౌటుప్పల్ నవభూమి :** దోపిడీ వర్గాలకు, బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం చౌటుప్పల్లో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ బూర్జువా పార్టీలని, బీజేపీ అత్యంత ప్రమాదకరమైన మతోన్మాద పార్టీగా పరిగణిస్తామన్నారు. బీజేపీని అడ్డుకోవడమే సీపీఎం లక్ష్యమని, పేద ప్రజలకు అండగా ఉం టామన్నారు. ప్రజా పోరాటాలతోనే పార్టీ బలపడుతుందని, ప్రత్యామ్నాయంగా ఎదుగుతామన్నారు. రాష్ట్ర మహాసభల్లో 42 అంశాలపై చర్చించామని, వీటిపై పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని వివరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో పెట్టాలని, ఈ విషయంలో కాంగ్రెస్ తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాం గ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికా క తప్పదని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో విఫలమైన బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు వెం టనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదాను కల్పించ లేదని, మూసీ ప్రక్షాళన ఊసే ఎత్త లేదని విమర్శించారు. పెట్టుబడిదారులను పెంచి పోషించేలా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు మాట్లాడు తూ, రామరాజ్యం పేరుతో చిలుకూరు బాలాజీ దేవాలయం పూజారిపై దాడి అమానుషమని ఖండించారు.